విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12, మార్చి 2023

బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-రాప్తాడు: లబ్ధిదారుల నుండి 34 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా సేకరించి బొలెరో వాహనంలో కర్ణాటకకు తరలిస్తుండగా పక్కా సమాచారంతో శనివారం విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వాహనంతోపాటు డ్రైవర్ ను పట్టుకుని రాప్తాడు పోలీసులకు అప్పగించారు. విజిలెన్స్ అధికారులు తెలిపిన వివరాల మేరకు విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో సీఐ రామారావు, డీసీటీఓ విజయలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ మారెన్న, రాప్తాడు రీసర్వే డీటీ గోపీనాథ్ కలిసి మండలంలోని హంపాపురం క్రాస్, 44వ జాతీయ రహదారిపై రోడ్డు వద్ద దాడులు నిర్వహించి వాహనంతోపాటు పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేశామన్నారు. చిన్మయనగర్ కు చెందిన డ్రైవర్ జోగి వెంకట్రాముడు పీడీఎస్ బియ్యం వ్యాపార భాగస్వామిగా అనంతపురం టీవీ టవర్ కు చెందిన హరి బియ్యం యజమానిగా, బియ్యం సేకరణలో సహాయకురాలిగా కురుబ మాధవి, నల్లమాడ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బి. హర్షవర్ధన్ ను బొలెరో వాహన యజమానిగా గుర్తించామన్నారు.

మహిళను కాపాడిన పోలీసులు

విశాలాంధ్ర-శింగనమల: రంగరాయుల చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన రాచేపల్లి గ్రామానికి చెందిన నాగలక్ష్మిని కాపాడిన శింగనమల పోలీసులు వివరాల్లో కెలితే సింగనమల మండలం రాజ్యపల్లి గ్రామానికి చెందిన నాగలక్ష్మి అను ఆమె భర్తతో గొడవపడి శింగనమల చెరువులో దూకేందుకు శనివారం యత్నించగాఅదే సమయంలో హైవేలో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై శ్రీనివాసులు, సిబ్బం ది బాషా, ఇక్బాల్, గిరి మహేష్ , సుంకన్నలు ఈమెను కాపాడారు. కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు

వధువు వివాహానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలోని 24 వ వార్డు హనుమేష్ నగర్

కాలనీలో నివసిస్తున్న నసీమ కుమార్తె వివాహానికి శనివారం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ముస్లిం మైనార్టీ వధువు వివాహం కొరకు లబ్ధి పొందేలా చేకూరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం హామి ఇచ్చినందుకు నసీమా నైరుతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు...

ప్రారంభమైన ఉరుసు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే హజరత్ మస్తాన్వలి ఉరుసు మహోత్సవం వేడుకలు ప్రారంభమయ్యాయి దర్గాను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. మూడు రోజులపాటు ఈ ఉరుసు మహోత్సవం జరగనుంది హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు తొలి రోజు సాయంకాలం జియారత్తు రాత్రి 10 గంటలకు స్వామివారికి గంధం పూజ నిర్వహించారు దర్గా కమిటీ మేనేజర్ అతావుల్ రహిమాన్ వక్ఫ్ బోర్డ్ జిల్లా వైస్ చైర్మన్ షాజహాన్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు

మౌనగిరి హనుమంతునికి 18 గజాల వస్త్రం

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని హంపాపురం సమీపంలోని మౌనగిరిపై వెలసిన 39 అడుగుల అభయాంజనేయ స్వామివారికి ధర్మవరానికి చెందిన పల్లా సురేంద్ర, డిజైనర్ నాగరాజు 18 గజాల వస్త్రాన్ని బహూకరించారు. శనివారం పల్లా సురేంద్ర కుటుంబ సమేతంగా విచ్చేసి అనంతపురం ఆర్ డి ఓ మధుసూదన్, మౌనగిరి వ్యవస్థాపకులు ఈశ్వరయ్య స్వామి చేతుల మీదుగా ఆలయం నందు బహుకరించారు. దాదాపు నెలరోజుల పాటు శ్రమించి 18 గజాల వస్త్రంపై సంపూర్ణ రామాయణంతోపాటు శ్రీరామ కోటి ముద్రించడం హర్షణీయమన్నారు. ఆలయ చైర్మన్ మధు తాసిల్దార్ లక్ష్మీనరసింహ, విశ్వనాథ్, ఆర్ఐ దివాకర్, వీఆర్ఏ సురేష్ పాల్గొన్నారు.

పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-శింగనమల: ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) , ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజాసంఘాలు బలపరిచినపోతుల నాగరాజు టీచర్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ,జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు రైతు సంఘం మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సుంకన్నల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు శ్రీనివాసులు తులసి నల్లప్ప లక్ష్మీనారాయణ రెడ్డి, మునెప్ప, కేశప్పా, కృష్ణమూర్తి, నల్లప్ప, కుమార్ నాగేంద్ర, శంకర, నరసింహ, రత్నక్క చంద్ర శ్రీనివాసులు, ఎర్రి స్వామి, నాగేంద్ర, పెద్దన్న నరసింహ,ప్రభాస్,పుల్లన్న, తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని లోచర్ల గ్రామ సమీపంలోనే మరువ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరోకరికి గాయాలయ్యాయి పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కొత్తచెరువుకు చెందిన షౌకత్ కుమారుడు జబివుల 19 తన ఇద్దరు మిత్రులతో కలిసి మోటార్ సైకిల్ లో లోచర్లకి వెళ్తుండగా మరువ వద్ద ముందర ఆటోలో కట్టెలు వేసుకుని పోతుండగా ఆటోను మోటార్ సైకిల్ వేగంగా వెళ్లి డి కొనడంతో తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరొక యువకుడు మారుతీ కి తీవ్ర గాయాలు కావడంతో 108 లో ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై లింగన్న తెలిపారు

పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలో ఉన్న గడేకల్ గ్రామంలో వార్డ్ మెంబర్ సురేష్ యాదవ్ కుమార్తె పెళ్లి నిశ్చితార్థానికి మరియు కడదరబెంచి గ్రామ సర్పంచ్ దేవరాజు గృహప్రవేశం కార్యక్రమానికి శనివారం హాజరైనఉరవకొండ వైసీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి.ఈ కార్యక్రమాలలో విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి,జడ్పిటిసి హనుమంతు,వైసీపీ మండల కన్వీనర్ బసన్న,జేసిఎస్ మండల కన్వీనర్ భరత్ రెడ్డి, విడపనకల్ వైకాపా నాయకుడు కరణం భీమిరెడ్డి,సర్పంచులు ఉమాశంకం",జైసింహా, వైకాపా నాయకులు అశోక్ రెడ్డి,శశి రెడ్డి,హంపయ్య, ప్రసాద్, సోమశేఖర్ రెడ్డి,రవికుమార్ రెడ్డి,గొల్ల ఎర్రి స్వామి, నాగరాజు, శివారెడ్డి, ధనుంజయ డ్డి,మస్తాన్, నెట్టికల్లు,సుంకప్ప,దుగ్గెన్న,అమర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

విశాలాంధ్ర కళ్యాణదుర్గం టౌన్: ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేద్దామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఓ నివాసంలో ముఖ్య నాయకులతో సమావేశమై వారు మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికలలో వైసిపి బలపరిచిన అభ్యర్థులను ఓడించడమే ధ్యేయంగా పనిచేయాలని, అలా చేస్తే జగన్ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడినట్టు అవుతుందన్నారు . పరస్పర సహకారంతో మనం అనుకున్న అభ్యర్థులను గెలిపించి తీరాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువ నేత మారుతి చౌదరి, మోరేపల్లి మల్లికార్జున ,ఆర్జి శివశంకర్, జగదీష్ ,జాఫర్, వైపి రమేష్ ,సంజీవప్ప, మల్లికార్జున, నారాయణస్వామి, గోపాల్, ఓంకార్, శ్రీనివాస్ రెడ్డి ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని వీరాపురం గ్రామం వద్ద ఉన్న స్టీల్ ప్లాంట్ లో ప్రమాదవశాత్తు రాఘవేంద్ర అనే కార్మికుడు మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సమాచారం తెలిసిన సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి టి రంగయ్య మండల కార్యదర్శి నాగ రంగయ్య మృతుని కుటుంబాన్ని ఆదుకో వాలని స్టీల్ ప్లాంట్ ఎదురుగా ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కార్మికుడు మృతి చెందితే కుటుంబీకులకు తెలియజేయాలన్నారు. కానీ దీని విరుద్ధంగా కుటుంబీకులకు సమాచారం ఇవ్వకుండా గుట్టు చప్పుడుగా భౌతికాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పటల్ కు తరలించడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. ఎంతోమంది కార్మికులు స్పిల్ ప్లాంట్ లో పనిచేస్తున్నారు. అలాంటి కార్మికులకు భరోసా కల్పించకుండా ఇలా మోసపూరిత వ్యవహారం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం దిగివచ్చి మృతుని భార్యకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. అనంతరం సిపిఐ నాయకులు పోలీసులు అరెస్టు చేసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మృతుని బంధువులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శికి సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికలలో వైసిపి అభ్యర్థులను ఓడించి పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శనివారం ఉరవకొండలో ప్రచారం నిర్వహించేందుకు వచ్చిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణను స్థానిక టిడిపి పార్టీ నాయకులు తమ కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఎన్నికల రోజు జరిగే అక్రమాలను కలిసికట్టుగా అడ్డుకోవాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సి జాఫర్, సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పురుషోత్తం, మాజీ ఎంపీపీ సంకరత్నమ్మ, మండల కన్వీనర్ విజయభాస్కర్, పార్టీ నాయకులు గోవిందు వెంకటేశులు,తిమ్మప్ప, ఎర్రి స్వామి, టిడిపి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

పరస్పర సహకారంతో గెలుపు తథ్యం

జగన్ రాజకీయ బకాసురుడు
అధర్మ పోరాటంలో జగన్ నెంబర్ వన్
సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వెల్లడి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం పరస్పర సహకారంతో ప్రతి ఒక్కరూ పాటుపడి నియంతల పాలిస్తున్న అధికార పార్టీకి చెంపపెట్టు కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు . శుక్రవారం కళ్యాణ్ దుర్గం పట్టణంలోని లింగారెడ్డి భవన్ లో సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాజకీయ బకాసురుడు అని ఎన్ని పదవులు ఉన్నా అన్ని నాకే కావాలని మూర?త్వం గా వ్యవహరించే వ్యక్తి అన్నారు. అధర్మ పోరాటంతో గెలవాలని యూనివర్సిటీ ఛాన్సలర్లు వైస్ ఛాన్సలర్లు ను ప్రలోభ పెట్టి అధికార దాహంతో ఒకే సెల్ నెంబర్తో 79 ఓట్లు ఇల్లు లేని పూరిగుడిసెలో 18 ఓట్లు ఒక మహిళకు 18 మంది భర్తల పేరుతో మరో కొన్ని ఓట్లు సృష్టించడం జగన్ కు ఆనవాయితీగా మారిందన్నారు. అందుచేతనే సిపిఐ సిపిఎం జనసేన ఒక్కటైతేనే జగన్ కు బుద్ధి చెప్పే పరిస్థితి వస్తుందని ఆలోచనతో ఏకతాటిపైకి తెచ్చామని అందులో భాగంగానే మీరు కూడా 13వ తారీకు జరిగే ఎన్నికలలో దొంగ వోట్లకు తావివ్వకుండా జాగ్రత్త పడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ముఖ్య నాయకులు జగదీష్, జాఫర్, నారాయణస్వామి, సంజీవప్ప, గోపాల్ ,ఓంకార్, మల్లికార్జున ,జాన్సన్ బాబు, అచ్యుత్ ప్రసాద్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈశ్వరయ్య ,ఆనంద్ రెడ్డి, ముదిగల్లు రాము పాల్గొన్నారు.

గుంతకల్లు : రాష్ట్రంలో విధ్వంస అరాచక పాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికలతో పట్టభద్రులు ఉపాధ్యాయులు బుద్ధి చెప్పేందుకు ఇదే మంచి అవకాశం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ అన్నారు.శనివారం గుంతకల్లు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ ,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే రామకృష్ణ మాట్లాడుతూ..ఇవాళ రాష్ట్రంలో ఐదు స్థానాల్లో పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని అయితే రాష్ట్రవ్యాప్తంగా చర్చాన్సియంగా మారిందని అన్నారు. అందులో లోకల్ బాడిస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి సాదిస్తున్నారని అన్నారు. అవి కూడా వివాదస్పదంగా మరిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఏమన్నా పిచ్చి పట్టిందేమో అర్థం కాలేదన్నారు.అంటే అన్ని నేనే ఉడాలి ఎవరు కనబడకూడదు ఎవరు సబలో ఉండకూడదు ఎవరు ప్రతిపక్షాలు ఉండకూడదు మాట్లాడేవారు ఉండ కూడదు ప్రజా సమస్యలు లేవనెత్తేవారు ఉండకూడదు ఎంత దిగజారాడంటే దొంగ ఓట్లు డబ్బులు పంచడం ఇలాంటివి చూసాము గాని ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ఎక్కడ కూడా నామినేషన్ వేసేకి రానీయకుండా చేసే విధంగా చేస్తున్నాడని మండిపడ్డారు.ఆఖరికి నామినేషన్ వేయడానికి మారువేషన్లో బుర్కాలు వేసుకొని కలెక్టర్ ఆఫీసు గోడలు దుంకి నామినేషన్ వేసే పరిస్థితిని దిగదర్చాడని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ని ఏమనాలో తెలియడం లేదన్నారు.150 మంది ఎమ్మెల్యేలు అడ్డమే లేదు నీకేమి వచ్చింది ఆ పని చేయకుండా అన్ని నాకే కావాలని లోకల్ బాడీస్ లో అంత మీ వాళ్లే కదా నీవు బీఫామ్ ఇచ్చిన మీ వాళ్ల పైనే ఓట్లు వేస్తారా లేదా అనేదానికి నమ్మకం లేదా అని ఓట్లు వెయ్యరనే నమ్మకం పైనే ఏకగ్రీవాలకు అడుగులు వేస్తున్నాడని అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎన్నికలలో రాజశేఖర్ రెడ్డి,చంద్రబాబు నాయడు,కిరణ్ కుమార్ రెడ్డి గాని ఇలా దండయాత్రలు చేయలేదని అన్నారు.ప్రత్యేక్షంగా ఎమ్మెల్సి ఎన్నికలలో దండయాత్రచేస్తున్నాడని తెలిపారు.జగన్ మోహన్ రెడ్డి పున్యామాఅని ఒక మహిళకు 18 మొగులంటా అని ఇంత దిగజారాడని అన్నారు.ఒక సెల్ ఫోన్ నంబర్ పైన 75 ఓట్లు వేశారని ఆరోపించారు.సిగ్గు లేని ముఖ్యమంత్రి అని విమర్శించారు.పట్టబద్రులను,టీచర్స్ లను అదికారులతోను ప్రైవేట్ వ్యక్తులతోనూ బెదిరిస్తున్నావని అన్నారు. ప్రతి టీచర్ కి 5000 రూపాయలు పట్టభద్రులకు 2000 రూపాయలు జగన్మోహన్ రెడ్డి మనుషులను పెట్టి డబ్బులు పంచుతున్నారని అన్నారు. మద్యం, ఇసుక అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకున్న డబ్బుతో ఈరోజు ఓటర్లు కొనే ప్రయత్నం చేస్తున్నావన్నారు. శాసనమండలి లో అడుగు పెట్టే అర్హత నీకు లేదన్నారు. అసెంబ్లీలో శాసనమండలే అవసరం లేదని తీర్మానం చేసి ఢిల్లికి పార్లమెంటుకు పంపించావని ఈరోజు ఏ విధంగా ఎమ్మెల్సీ ఎన్నికలపై దండయాత్ర చేస్తున్నావన్నారు. వైసిపి అభ్యర్థులకు ఓటు వేయండి టీచర్లకు ఉద్యోగస్తులకు ఒకటో తారీకు కరెక్టుగా జీతాలు ఇస్తామని అంటున్నావ్ నువ్వేమైనా ఊర్కెనే జీతాలు ఇస్తున్నావా విధులు నిర్వహిస్తున్నందుకు ఇస్తున్నావ్ ఒకటో తారీకు జీతాలు ఇవ్వడం నీ బాధ్యత అన్నారు. బుగ్గన రాజేంద్రప్రసాద్ కి కరెక్ట్ గా జీతం పడుతుందని ఆయన ఢిల్లీకి ఇతరా దేశాలకు వెళ్లి అప్పులు ఫైనాన్షియల్ గా తెస్తున్నందుకు కరెక్ట్ గా జీతం ఇస్తున్నారని 15 రోజులైనా ఉద్యోగులకు జీతం ఆవ్వలేని పరిస్థితి ఉందన్నారు.చిన్న చిన్న వర్కర్లకు 5 మాసాలైనా జీతాలు ఇవ్వడం లేదన్నారు.విధ్యావంతులు మేధావులు, డాక్టర్లు,ఇంజినేర్లు,పట్టభద్రులు,ఉపాధ్యాయులకు మంచి అవకాశం వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వానికి భుద్ధి చెప్పేందుకు వైసీపీ అభ్యర్దులను ఓడించేందుకు ఇదే సందర్భంగా అని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి కి మొదటి ప్రాధాన్యత పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకి రెండవ ప్రాధాన్యత భూమ రెడ్డి గోపాల్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతిపక్షాల నోరు నొక్కడానికి,ప్రజా సంఘాలు రోడ్లలో దర్నాలు రాస్త రోకులు చేయకుండా అడ్డుకునేందుకు జీవో నంబర్ 1 ని తీసుకువచ్చారని దాని పర్మిషన్ లు అవ్వరని టిడ్కో ఇల్లపై జగనన్న ఇల్ల పై విజయవాడలో నిరసనకు పరిమీషన్ ఇవ్వకుండా దర్నాను అడ్డుకునేందుకు పోలీసులు గృహనిర్బంధాలు,అరెస్టులు చేశారన్నారు.జీవో 1 పై ప్రజా సంఘాల ఐక్యవేదిక ఏర్పడిందని 25వ తేదీన చలో అసెంబ్లీ ముట్టడికి కార్యక్రమానికి పిలుపునిచ్చారని భారత కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు తెలుపుతూ ఈనెల 20వ తారీఖున 26 జిల్లా అన్ని పార్టీలు ప్రజా సంఘాలు అందరూ తరలిరాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.మహేష్ సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, పామిడి సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

ఉద్యమ నేతలను గెలిపించాలని పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపే ప్రధాన లక్ష్యంగా రాయదుర్గం పట్టణంలోని హాటకేశ్వర కళ్యాణమంటపం నందు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ఐదు మండలాల ఏజెంట్లు ఎన్నికల సమన్వయ సమావేశాల చర్చించారుఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డిని వరుస సంఖ్య 3 ఎదురుగా మొదటి (1) ప్రధాన్యత ఇవ్వాలని సూచించారు ఓటు వేసి పట్టభద్రుల ఎమ్మెల్సీ పోతుల నాగరాజు కీ వరుస సంఖ్య 27 ఎదురుగా మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలియజేశారు అదేవిధంగా టిడిపి అభ్యర్థి రాంభూపాల్ రెడ్డికి రెండవ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రాయదుర్గం నియోజకవర్గ ఏజెంట్లకు ప్రజాసంఘాల నాయకులకు తెలియజేశారు ఈ ఎన్నికల సమన్వయ సమావేశంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ సిపిఐ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి జాఫర్ అనంతపురం జిల్లా సిపిఐ సహాయక కార్యదర్శులు నారాయణస్వామి మల్లికార్జున ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప రాయదుర్గం సిపిఐ తాలూకా ప్రధాన కార్యదర్శి నాగార్జున ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

విశాలాంధ్రబ్యూరోఅనంతపురము: ఈ13న జరుగనున్న శాసనమండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై చేస్తున్న ఏర్పాట్లను విలేకరులకు జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కడప, అనంతపురం,కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికలలో పట్టభద్రుల నుంచి 49 మంది అభ్యర్థులు, ఉపాధ్యాయుల నుంచి12 మంది అభ్యర్థులు ఎన్నికలలో పోటీ చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉందని, సాధారణ ఎన్నికల్లో ఓటు వేసినట్లుగా కాకుండా, తమకు నచ్చిన అభ్యర్థులకు ప్రాధాన్యత క్రమంలో ఎంత మంది అభ్యర్థులు పోటీలో ఉంటే వారందరికీ కూడా వారి పేర్లకు ఎదురుగా 1,2,3,4 ఇలా అంకెలను బ్యాలెట్ పేపర్ పై వేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్ అధికారి అందజేసే వైలెట్ పెన్నుతో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో బ్యాలెట్ పేపర్ పై అంకెలు వేసి బ్యాలెట్ పేపర్ ను మడచి బ్యాలెట్ బాక్స్ నందు వేయాల్సి ఉంటుందన్నారు. తిరిగి వైలెట్ పెన్నును పోలింగ్ అధికారికి అందజేయాలన్నారు. ఓటరు ఓటర్ కేంద్రానికి ఓటర్ స్లిప్పు తో పాటు కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటర్ గుర్తింపు కార్డును లేదా ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పాన్ కార్డు, ఇండియన్ పాస్పోర్టు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు లేదా ఇతర ప్రైవేటు పారిశ్రామిక సంస్థలు వారి ఉద్యోగులకు జారీ చేసిన గుర్తింపు కార్డు, ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు, విశ్వవిద్యాలయం జారీ చేయబడిన డిగ్రీ లేదా డిప్లమా యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్ తదితర పత్రాలను చూపించి ఓటు వేయాల్సి ఉంటుందన్నారు.కడప, అనంతపురం,కర్నూలు జిల్లాల శాసనమండలినియోజకవర్గాలలో3,30,124 మంది పట్టభద్రులున్నారని, ఉపాధ్యాయుల నియోజకవర్గంలో 28,148 మంది ఓటర్లు ఉన్నారన్నారు.అలాగే అనంతపురం జిల్లా మాత్రమే తీసుకుంటే 68,341 మంది పట్టభద్రులు, 5564 మంది టీచర్ ఓటర్లు ఉన్నారన్నారు.అలాగే మూడు జిల్లాలలో పట్టభద్రులకు సంబంధించి 388 పోలింగ్ స్టేషన్లు, ఉపాధ్యాయులకు 175 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లాలో పట్టభద్రులకు 84 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయులకు 33 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలలో 97 మంది పిఓలు, 27 మంది ఒపిఒలు,103 మంది పోలింగ్అధికారులు-1 లు, మొత్తం 407 మంది సిబ్బంది, అలాగే టీచర్స్ నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల్లో 41 మంది పిఓలు,58 మంది ఒపిఒలు,40 మంది పోలింగ్ అధికారులు-1 లు, మొత్తం 139 మంది సిబ్బందిని నియమించామన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సుమారు 1100 మంది పోలీసులు ఎన్నికల విధులలో పాల్గొంటున్నారన్నారు.మండల, మున్సిపల్ కేంద్రాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పాఠశాలలకు, అందులో పనిచేస్తున్న సిబ్బందికి స్థానిక సెలవులను ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే ఉద్యోగులు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక క్యాజువల్ లీవ్ అప్లై చేసి ఓటు వేయవచ్చు అన్నారు. ఈరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి పోలింగ్ ముగిసే వరకు 48 గంటల పాటు ఎలాంటి ప్రచారాలు నిర్వహించరాదన్నారు. అలాగే బల్క్ ఎస్ఎంఎస్లు,ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం, సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహించరాదన్నారు.అన్ని పోలింగ్ స్టేషన్లో కూడా వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశామని, పోలింగ్ స్టేషన్ కి బయట వీడియో కవరేజ్ కూడా చేపట్టడం జరుగుతుందన్నారు.పట్టభద్రుల నియోజకవర్గంలో అభ్యర్థులు 49 మంది ఉన్నారు కాబట్టి వారి ఏజెంట్లకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కేంద్రం లోపల, బయట కుర్చీలు వేయడం జరుగుతుందన్నారు. పట్టభద్రులు వోటింగ్ కోసం జంబో బ్యాలెట్ బాక్స్ లను వాడుతున్నామన్నారు. ఉపాధ్యాయుల కోసం పెద్ద బ్యాలెట్ బాక్సులు వాడుతున్నామని, గ్రాడ్యుయేట్, టీచర్లకు సరిపడేంత బాలెట్ బాక్సులను సిద్ధంగా ఉంచామన్నారు.జిల్లాలో పోలింగ్ సిబ్బంది అందరికి శిక్షణ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామన్నారు.ఈ ఎన్నికలలో ఓటును ఎలా వేయాలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు కూడా నిర్వహించామన్నారు. రేపటి రోజున జేఎన్టీయూ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కౌంటర్ నుంచి పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామాగ్రిని తీసుకొని ఆయా పోలింగ్ స్టేషన్లకు వెళ్తారన్నారు. 13వ తేదీన పోలింగ్ పూర్తయ్యాక తిరిగి వారంతా జెఎన్టియు లోని కౌంటర్ కు విచ్చేసి బ్యాలెట్ బాక్సులను అందజేస్తారని, వాటిని జేఎన్టీయూలోనే ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములో భద్ర పరుస్తామన్నారు.ఇతర జిల్లాలు మాత్రం తమ జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూంల భద్రపరచి 14వ తేదీన అనంతపురం లోని జేఎన్టీయూలో బాలట్ బాక్సులను తీసుకొచ్చి అప్పగిస్తారని వాటిని కూడా జేఎన్టీయూలోనే భద్రపరచడం జరుగుతుందన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు

విశాలాంధ్రబ్యూరో అనంతపురం: జిల్లాలో పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి. ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి. ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. అభ్యర్థులు, ఓటర్లు, ఏజెంట్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (ఎం.సి.సి), ఆర్.ఓఅధికారి ఉత్తర్వులను తప్పనిసరిగా పాటించాలి .ఓటర్లు, ఏజెంట్లు, అభ్యర్థులు మొబైల్ ఫోన్స్, ఐ పాడ్, టాబ్స్ మరియు ఇతర ఎలెక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోనికి తీసుకువెళ్ళడానికి అనుమతి లేదు.ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ఎవరు గుంపులుగా ఉండకూడదుఎవరూ రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదుడబ్బు, మద్యం, వస్తువులు ఎర చూపి ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రలోభాలకు పాల్పడరాదు పోలింగ్ బూతు లోపల ఫోటోలు, వీడియోలు తీసి ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే చట్టపరమైన చర్యలు .ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా / అతిక్రమించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా ఎన్నికల కమిషన్ వారికి, స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలన్నారు.

అంగన్వాడి భవనానికి భూమి పూజ

విశాలాంధ్ర-తనకల్లు: మండల కేంద్రంలోని బీసీ కాలనీకి అంగన్వాడి నూతన భవనానికి భూమి పూజ కార్యక్రమం శనివారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ నాగలక్ష్మి మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు వై వి శ్రీనివాసులు నాయుడు హాజరయ్యారు భూమి పూజ అనంతరం మహిళా దినాన్ని పురస్కరించుకొని వైస్ ఎంపీపీకి అంగన్వాడి సూపర్వైజర్ కు తదితరులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు మా వినతిని స్వీకరించి మా కాలనీకి అంగన్వాడి భవనం మంజూరు చేసినందుకు శ్రీనివాసులు నాయుడుకు,మధుసూదన్ రెడ్డికి అంగన్వాడి సిబ్బంది నాయకులు దుశ్శాలువాతో పూలమాలలు వేసి సత్కరించారు ఈ కార్యక్రమంలో హేమ శేఖర్ రెడ్డి మైనార్టీ నాయకులు బిఎస్ నిజాం ఎస్సీ సెల్ శ్రీనివాసులు రామకృష్ణ చంద్ర డీలర్ నరసింహులు ఉంది లక్ష్మన్న పాల్గొన్నారు

పల్లకి సేవలో నరసింహుడు

విశాలాంధ్ర -ఉరవకొండ: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరవకొండ మండలం పెన్నహొబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు.సాయంత్రం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి పల్లకీలో మేళతాళాల మధ్య ఆలయం చుట్టూ ఊరేగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విజయ్ కుమార్, ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పురుషులతో సమానంగా రాణించినప్పుడే మహిళా సాధికారత

విశాలాంధ్ర-రాప్తాడు: సమాజంలో పురుషులతో సమానంగా ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే మహిళా సాధికారత సాధించినట్లని మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పద్మానారాయణరెడ్డి తెలిపారు. హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కళాశాల కరస్పాండెంట్ వీబీఆర్ శర్మ, చైర్మన్ బీవీ క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.పద్మానారాయణరెడ్డి మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ పరంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే అవకాశాలు మెండుగా ఉన్నాయని, ప్రతి స్త్రీ ధైర్యంగా ముందుకెళ్లాలన్నారు. న్యాయపరంగా స్త్రీలు తెలుసుకోవాల్సిన చట్టాలను గురించి పరిపూర్ణమైన అవగాహన కలిగించి చట్టం ఎప్పటికీ స్త్రీల రక్షణ కోసం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి స్త్రీ తాను తన జీవిత ఆశయాన్ని నెరవేర్చుకోవడంలో ఎప్పటికీ వెనకాడకూడదన్నారు. పురాతన కాలం నుంచి స్త్రీలు పురుషులతో సమానమైన అవకాశాలను పొందలేకపో తున్నారని, మహిళలు సాంకేతిక శాస్త్రీయ రంగాల్లో మరింత ప్రగతి సాధించాలన్నారు. స్త్రీలు ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందుతూ వారి సమస్యలను స్వయంగా తీర్చుకోగలిగే శక్తినిసంపాదించాలనిఆకాంక్షించారు. అనంతరం కళాశాల మహిళా సాధికారత కో-ఆర్డినేటర్ రంజిత ఆధ్వర్యంలో విద్యార్థి నులకు పలు పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కళాశాల సీఈఓ ఎం.ఆనంద కుమార్, ప్రిన్సిపాల్ సూర్య శేఖరరెడ్డి మహిళా ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12, మార్చి 2023

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-రోద్దం: సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్యా యాదవ్ ఉమ్మడి జిల్లాల రైతు సంఘం అధ్యక్షుడు కాటమయ్య పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం సత్య సాయి జిల్లాలొ ప్రచారం నిర్వహిస్తూ శనివారం మడకశిరలో ప్రచారం చేయడానికి వెళ్తూ రోద్దం వైయస్సార్ సర్కిల్ నందు స్థానిక నాయకులు బాబా కు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించాలని ఓటరు జాబితాను పోలింగ్ఏజెంట్ పారములు అందజేశారు బాబా స్థానిక పాఠశాలలో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ పోతుల నాగరాజును మొదట ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

స్త్రీ ,పురుష సమానత్వానికి పోరాడుదాం !

విశాలాంధ్ర-గుంతకల్లు : ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం సందర్భంగా శనివారం రామిరెడ్డి కాలనీలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పిఓడబ్ల్యూ నియోజకవర్గం కార్యదర్శి ఆశాబీ వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ప్రభుత్వ డాక్టర్ సుజాత పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు పౌష్టికాహారం లోపం వలన ఆరోగ్యానికి సంబంధించిన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.గర్భినిలు తమకు పుట్టబోయే పిల్లలు ఎవరని లింగ నిర్ధారణ పరీక్షలను జరపాలని చాలామంది కోరుకుంటున్నారని అన్నారు. కానీ చట్ట ప్రకారం ఆ విధంగా చేయడం నేరమని వారి ప్రయత్నాలు విరమించుకోవాలని తెలిపారు.మహిళలకు చదువు ద్వారానే సమాజంలో గౌరవము, విలువ, స్వతంత్రంగా బతకడానికి అవకాశాలు ఉంటాయని తెలిపారు.తర్వాత పిఓడబ్ల్యూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మణి మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలలో స్త్రీల పట్ల వివక్షత, అణిచివేత కొనసాగుతున్నదని , సినిమా , టీవీలలో స్త్రీలను విలాస వస్తువుగా, అర్ధనగ్నంగా చూపెడుతూ స్త్రీల యొక్క గౌరవాన్ని దిగజార్చడం జరుగుతున్నదన్నారు.మహిళలు, విద్యార్థుల మీద జరుగుతున్న హింస , యు టీజింగ్ ను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమై అనేకమంది విద్యార్థులు మరణించిన ప్రభుత్వాలు వారిని కఠినంగా శిక్షించడం లేదన్నారు. మహిళల మీద జరుగుతున్న హింసను అరికట్టడానికి అనేక చట్టాలు తీసుకుని వస్తున్నాయాని ప్రభుత్వాలు తెలుపుతున్న మహిళల మీద మాత్రం హింస ఆగడం లేదన్నారు. మద్యపానం వల్లనే అనేక కుటుంబాలు సర్వనాశనమవుతున్నాయని దీనివలన మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే మహిళలు ఐక్యంగా నిరంతరం పోరాడాలన్నారు.ఈ ఐ ఎఫ్ టి యు గుంతకల్లు నియోజకవర్గం కార్యదర్శి చిన్నా , జిలాన్, చైల్డ్ లైన్ ఆర్గనైజర్ భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్ పార్వతి , ఆశా వర్కర్ రెహనా , పి ఓ డబ్ల్యు పట్టణ కమిటీ కార్యదర్శి మాబూనీ, వెంకటలక్ష్మి మహిళలు పాల్గొన్నారు.

13న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

విశాలాంధ్ర -పుట్టపర్తి : ఎమ్మెల్సీ ఎన్నికల దృశ్య 13న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సోమవారం సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది. శనివారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునే నిమిత్తం కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 13న సెలవు ప్రకటించినట్లు ఆ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక సెలవును క్యాజువల్ లీవ్ గా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

విద్యుదాఘాతంతో తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మండలం మేడాపురం గ్రామానికి చెందిన వరుణ్ అనే బాలుడు చెరువు కట్ట కింద పొలాల్లో ఓ గుర్రంతో ఆడుకుంటూ ఉండగా విద్యుత్ వైర్ కాలికి తగిలి షాక్ తగలటంతో తీవ్ర గాయాలు పాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే మేడాపురం గ్రామానికి చెందిన కనుగుల నరసింహుడు కుమారుడు వరుణ్ అనే 14 సంవత్సరాల బాలుడు శనివారం ఉదయం తను ఓ గుర్రాన్ని మేత కోసం చెరువు కట్ట కింద పొలాల్లోకి తోలుకెళ్లాడు ఈ క్రమంలో విద్యుత్తు వైరు వరుణ్ కు తగలడంతో షాక్కు గురై పడిపోయాడు ఈ క్రమంలో బాలుడికి తీవ్ర గాయాలు తగిలినట్టు బాధితులు తల్లిదండ్రులు తెలిపారు చికిత్స నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారతరలించారు గాయాలు తీవ్రంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని మధు డి గ్రామం సమీపంలోశనివారం సువర్ణముఖి వంకలో నీటి గుంటలోఈతకు వెళ్లి బురద లో ఇరుక్కొని పదవ తరగతి విద్యార్థి లోకేష్ మృతి చెందాడు. గ్రామ ప్రజలు తెలిపిన వివరాల మేరకు మదూడి గ్రామానికి చెందిన దళిత భీమరాజు కుమారుడు లోకేష్ (15) మధుడి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. శనివారం పాఠశాల కు సెలవు కావడం తో లోకేష్ తన స్నేహితులతో కలసి ఈత కొట్టడానికి వెళ్లాడు.నీటి గుంతలోకి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడని గ్రామ ప్రజలు తెలిపారు.

బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర-రొళ్ల: పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా

పోటీ చేస్తున్న నగరూరు రాఘవేంద్ర గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ భాజపా నాయకులు ప్రచారం నిర్వహించారు శనివారం మండల కేంద్రంలోని గ్రాడ్యుయేట్ ఓటర్లను గుర్తించి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాజపా తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నగరూరు రాఘవేంద్ర గారిని ఓటుతో ఆశీర్వదించాలని బ్యాలెట్ నమూనాలను ఓటర్లకు చూపుతో మొదటి ప్రాధాన్యత1 ఓటును వేయాలని సూచించారు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యపై శాసన మండలి లో పోరాడేందుకు అవకాశం కల్పించాలని వారు ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో భాజపా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు ఎం.ముద్దరాజు ప్రజా పోరు అసెంబ్లీ ఇంచార్జ్ బసవరాజు పార్లమెంట్ జిల్లా మెడికల్ సెల్ అధ్యక్షుడు డాక్టర్.నాగేంద్రబాబు భాజపా మండల అధ్యక్షుడు పట్టాభిరామ్ భాజపా లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ రామేగౌడ్ పాల్గొన్నారు..

ఆంగ్ల అధ్యాపకుడు సస్పెండ్

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకులుగా విధులు కొనసాగిస్తున్న పూజారి ప్రభాకర్ ఇటీవలే ఒక విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వలన, విద్యార్థితో పాటు పలు విద్యార్థి సంఘం నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అధికారిని నాగరాణి ఉత్తర్వులు మేరకు అధ్యాపకులు పూజారి ప్రభాకర్ను సస్పెండ్ చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జేవి. సురేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సర్పంచ్ సోదరునికి ఘన నివాళి

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా మండల పరిధి సానిపల్లి సర్పంచ్

పరమేశ్వరప్ప సోదరుడు సీనియర్ వైయస్సార్ పార్టీ నాయకులైన మీసాలు ఆంజనేయులు మృతదేహానికి సత్యసాయిజిల్లా వైకాపా అధ్యక్షులు పెనుగొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులు కుటుంబ సభ్యుల పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గరుడ వాహనం పై ఖాద్రీశుడు

విశాలాంధ్ర-కదిరి: ఎనిమిది వందల పైబడి చరిత్ర కలిగిన దివ్య క్షేత్రం శ్రీమత్

ఖాద్రీ లక్ష్మీ నరసింహ క్షేత్రం. దేశంలోని నవ నారసింహ క్షేత్రాల్లో ఒక్కటైనా కదిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు పక్షం రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.అలంకార ప్రియుడైనా ఖాద్రీశుడు ఉదయం నిత్య పూజ, హోమం అనంతరం సంధ్యా సమయంలో శ్రీవారు గరుడాడుడై తిరు వీధులల్లో భక్తులకు దర్శనమిచ్చారు.భక్తుల కోసం ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ ఉత్సవానికి శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వారు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి పట్టెం గురు ప్రసాద్, చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణ, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.ఉత్సవ కార్యక్రమంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా డిఎస్పి భవ్య కిషోర్ బందోబస్త్ ఏర్పాటు చేసారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలిన

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలొ ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శనివారం పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ తనిఖీ చేశారు మండల వ్యాప్తంగా 391 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని అదేవిదంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి సంబంధించి 21ఓట్లు మాత్రమే ఉన్నాయని తెలియజేశారు దింతో గ్రాడ్యుయేట్ 1 పోలింగ్ కేంద్రం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు వేయడానికి 1 పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ హసీనా సుల్తానా సబ్ కలెక్టర్ కు వివరించారు ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు నీటి సౌకర్యం కరెంటు మొదలగు సమస్యలను పరిష్కరించాలన్నారు ఓటర్లకు అన్ని రకాల సౌకర్యములను ఏర్పాటు చేయడానికి బారికేడ్లు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ హసీనా సుల్తానా కు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటరమణ ఈఓఆర్డి కృష్ణప్ప విఆర్ఓ వైకుంతప్ప నాగరాజు సూర్యప్రకాష్ శివమ్మ వేణుగోపాల్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: ఈనెల 13వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్రహ్మణ్యం, ట్రాఫిక్ సిఐ వహీద్ భాషాలు శనివారం తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుకు సంబంధించిన ఏర్పాట్లను కూడా వారు పర్యవేక్షించారు. తదుపరి పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు తదితర వాటిని కూడా పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. పట్టపద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటును ఎవరి ప్రలోభాలకు గురికాకుండా ఓటును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజున ఎవరైనా గొడవలు సృష్టిస్తే, ఎంతటి వారినైనా కూడా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రులారా..యువగళాన్ని మండలిలో వినిపిద్దాం

విశాలాంధ్ర - పెనుకొండ : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల రెడ్డికి మద్దతుగా పెనుకొండ పట్టణములో పర్యటించి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేయాలని పట్టణంలోని ఉపాధ్యాయులను ఉద్యోగులను పట్టభద్రులను అభ్యర్థిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సవితమ్మ మాధవ నాయుడు, శ్రీరాములుయాదవ్, గుట్టూరు సూర్యనారాయణ అడదాకులవల్లి ప్రసాద్ , సుబ్రహ్మణ్యం అరుణ్ కుమార్ రెడ్డి ,త్రివేంద్ర నాయుడు బాబుల్ రెడ్డి వాసుదేవరెడ్డి, మణికంత,దాదు, మంజు,పాల్గొన్నారు.

విశాలాంధ్ర- బుక్కపట్నం: ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి తరపున చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపిద్దామని సత్య సాయి జిల్లా టిడిపి పార్టీ అధికార ప్రతినిధి సామకోటి ఆదినారాయణ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని బైపాస్ రోడ్, బస్టాండ్ , మెయిన్ రోడ్ నందు ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్సీలను గెలిపించాలని ఎమ్మెల్సీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో ఉపాధ్యాయ విద్యార్థుల సమస్యలను ప్రశ్నించే నాయకుని ఎన్నుకొని కోవాలని టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలిస్తేనే సమస్యలు చట్టసభల్లో ప్రశ్నిస్తారని తెలిపారు. అందుకు అనుగుణంగా సోమవారం జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సయ్యద్ బాషా , ఈశ్వరయ్య , శ్రీరాములు, సుధాకర్ , నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గోరంట్ల : జిల్లా అధ్యక్షుడు పార్థసారథి ఆదేశాల మేరకు పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంలోని పలువురు పట్టభద్రులు కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి తరపున పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి (1) ప్రాధాన్యత ఓటును వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించి పట్టభద్రుల, నిరుద్యోగుల, ప్రయివేటు ఉద్యోగుల సమస్యలను శాసన మండలిలో వినిపించే విధంగా చేయాలని పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు, ఈ కార్య క్రమంలో గోరంట్ల మండల కన్వీనర్ సోమశేఖర్, బీసీ సెల్ పార్లమెంట్ఉపాధ్యక్షుడు కురుమల జయరామ్, పార్లమెంట్ కార్యదర్శి బీరే వేణుగోపాల్, టి ఎన్ టి యు సి కార్యదర్శి ఇటుకల సీనా, మరియు షామీర్ నరేంద్ర తదితరులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలనీ కోరారు.

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన నిరుద్యోగుల అభివృద్ధిని మరచి తూతూమంతంగా ప్రకటనలు చేస్తూ మోసం చేయడం దారుణమని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇర్షాద్, తెలుగు యువత జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి తిరుమలేశులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ప్రతి నిరుద్యోగి ఆలోచించి ఓటు వేసి వైసీపీకి బుద్ధి చెప్పాలని వారు తెలిపారు. అదేవిధంగా సిపిఎస్ రద్దు ఏమైందని, మెగా డీఎస్సీ, నిరుద్యోగులకు ఉపాధి, నిరుద్యోగ భృతి ఈ హామీలన్నీ ఎక్కడ వెళ్ళాయని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రూరల్ నాయకులు అశోక్, నాయకులు బొగ్గు వినోద్, ఎన్విక హరి ,చిన్నూరు నారాయణస్వామి, నాగరాజు, రామకృష్ణ, తారకరామాపురం వినోద్, రమేష్, ముత్యాలు, వెంకీ పాల్గొన్నారు.

అనాధలకు ఆత్మబంధువులైన సత్యసాయి సేవాసమతి

విశాలాంధ్ర -పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ నందు శనివారం సత్యసాయి సేవా సమితి వారు మానసిక వికలాంగులు మతిస్థిమితం లేని వారికి వృద్ధులకు అనాధలకు సేవ చేయడం సాయి తత్వం మానవత్వం, మనం ఎవరికి సేవ చేసినా అది పరమాత్మ సేవగా భావించాలి: పెనుకొండలో గత ఐదు నెలలుగా మతి స్థిమితం లేని ఒక అతను ఏ ప్రాంతం నుండి వచ్చినాడో ఏమో , మనకు తెలియని భాషలో మాట్లాడుతూ ఉంటాడు. 24 గంటలు తిరుగుతూ ఉంటాడు, శరీరానికి వాడి పారవేసిన ప్లాస్టిక్ కవర్లను ధరించి ఉంటాడు భయంకరంగా కనిపిస్తాడు. ఎవరైనా దయతలచి ఏమైనా తినడానికి ఇవ్వాలని అనుకున్న అతనికి దగ్గరకు వెళ్లేవారు కాదు, అలాంటి వ్యక్తిని శ్రీ సత్య సాయి సేవ సమితి పెనుకొండ ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ కృష్ణ గ సేరదీసి అతని శరీరంపై ఉన్నటువంటి పాత కవర్లను, దుస్తులను తొలగించి, అతనికి, మిత్రుల సహకారంతోస్నానం చేయించి, శుభ్రమైన బట్టలు ఆహారం అందజేసినారు, భగవాన్ బాబా వారి యొక్క అనుగ్రహ ఆశీస్సులతో ఈ సేవ చేస్తున్నాము అని తెలియజేసి నారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కృష్ణకి ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని సత్య సాయి తాలూకా అధ్యక్షులు శంకర్ తెలిపారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-హిందూపురం టౌన్: చిన్నారుల్లో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న నులిపురుగులను నివారించి వారి ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు వైద్యారోగ్య శాఖ 14వ తేదిన 1-19 సంవత్సరాల వయసు పిల్లలకు" ఆల్ బెండజోల్ " మాత్రలు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో పంపిణీ చేసి వారితో నమిలించి మింగిస్తున్నామని,కావున ఈ కార్యక్రమంలో అందరు పాల్గొని సఫలీకృతం చేయాలని పిపియూనిట్ వైద్యాధికారి డా పద్మజ ఆధ్వర్యంలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు నిర్వహించిన అవగాహనా సమావేశం లో వైద్యులు డా. ఆనందబాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ నులిపురుగులువల్ల రక్తహీనత, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వికారం బలహీనత, మలంలొ రక్తం, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోవడం తదితర లక్షణాలుంటాయని తెలుపుతూ ఆరుబయట మలవిసర్జన చేయకుండ, గోళ్లు పెరగకుండా శుభ్రంగా ఉంచుకోవాలని,మలవిసర్జన తరువాత భోజనానికి ముందు తరువాత చేతులను శుభ్రంగా ఉంచుకోవడం అత్యవసరమని చిన్నారులు చెప్పులు ధరించడం శ్రేయస్కరమని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖ, సహకారంతో దిగ్విజయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డా. ఆయిషా తస్నీం, వెంకటరమణ,శివన్న, సరస్వతి, ముస్తఫా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్న పత్రాలు

విశాలాంధ్ర-అగళి : ఇంటర్ పరీక్షలకు సంబందించిన ప్రశ్నపత్రాలు పోలీస్ స్టేషన్ కు చేరాయి.ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు ప్రశ్న పత్రాలను ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు శుక్రవారం అగళి పోలీస్ స్టేషన్ కు చేర్చినట్లు సూపరింటెండెంట్ వై చక్రదారి తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ వై. చక్రధారి డిపార్ట్మెంట్ ఆఫీసర్ సుమన్ లాల్ నాయక్ పర్యవేక్షణ లో ప్రశ్న పత్రాలను ప్రత్యేక పెట్టె (ట్రంక్)లో పెట్టి భద్రపరచారు.

అన్నా క్యాంటీన్ స్థల మార్పు

విశాలాంధ్ర పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ

కార్యాలయంలో శనివారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆమె మాట్లాడుతూ మా యొక్క ఆధ్వర్యంలో 28 రోజుల నుండి చేపడుతున్న అన్న క్యాంటీన్లను స్థల మార్పు ఆదివారం నుంచిస్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న సవితమ్మ సొంత కార్యాలయం వద్ద ఏర్పాటు చేయబడును కావున అన్నార్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు నగదు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇటీవల సరస్వతీ పూజ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ గత ఏడాది ఇంటర్ ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానంలో కళాశాల ఉందని ఈసారి ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీలకు దాత దాసరి వెంకటేశులు 20వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఇష్టపడి, కష్టపడి, చదివినప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. పరీక్షలు దగ్గరలో ఉన్నందున చదువు మీదే శ్రద్ధ పెట్టాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: ఈనెల 13వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టపద్రులు ఉపాధ్యాయులు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ తిప్పే నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు వివరాలను వారు తెలియజేశారు. ధర్మవరం లో 8 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, అందులో జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో నాలుగు కేంద్రాలు, మున్సిపల్ యూపీ స్కూల్ నెహ్రూ నగర్ లో రెండు పోలింగ్ కేంద్రాలు, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని తాడిమర్రిలో జడ్పీ హైస్కూల్, ముదిగుబ్బలో జడ్పీ హైస్కూల్, బత్తలపల్లి లో జడ్పీ హైస్కూల్ లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తం ఓటర్లు 9,560 మంది ఉన్నారని ఇందులో పురుషులు 6465 మహిళలు 3095 కలరని తెలిపారు.

మద్యం దుకాణాలు బంద్ చేయాలి

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: పట్టణంలోని వైన్ షాపులు బార్లు కల్లు దుకాణాలను ఈనెల 11వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు అనగా 48 గంటల పాటు దుకాణాలను పూర్తిగా మూసివేయాలని జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రకటన చేయడం జరిగిందన్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

రథోత్సవానికి బస్సు సర్వీసులు

విశాలాంధ్ర - కదిరి : పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి రథోత్సవానికి 114 ప్రత్యేక బస్ సర్వీసులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ మైనుద్దీన్ తెలిపారు. 30 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్లు, గోరంట్ల మీదుగా హిందూపురం కు 26 నల్లమాడమీదుగా ఏడు బస్సులు, మదనపల్లికి 25, బెంగళూరుకు 20, పులివెందుల 9, తలుపుల 7సర్వీసులు ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. ప్రయాణికులకు ఎండ వేడిమి నుంచి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు ఏర్పాటు చేశామని

సంక్షేమాన్ని చూసి మద్దతు ఇవ్వండి

విశాలాంధ్ర- విడపనకల్లు: మండలం గడేకల్. పాల్తూరు డొనేకల్లు

గ్రామాల్లో శనివారం అనంతపురం ఎమ్మెల్సీ వై.శివరామి రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లోని పట్టుబద్రుల ఓటరు అభ్యర్థులను ఓట్లను అభ్యర్థించడం జరిగింది.ఓటర్లు దగ్గరికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 1,34 వేల సచివాలయ శాశ్వత ఉద్యోగాలు కల్పించి,2.5 లక్షలపైనే వాలంటీర్లును నియమించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది అని,అదే విధంగా ప్రజలకు అందుతున్న పలు సంక్షేమ పథకాలును చూసి మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి పట్టుభద్రలను అభ్యర్థించడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో గడేకల్ మాజీ సర్పంచ్ మేకల వంపాపతి,సర్పంచ్ సుశీల ఉమాశంకర్,ఉపసర్పంచ్ తిమ్మాపురం రాము, పాల్తూరు గ్రామంలోని వైకాపా నాయకులు మాలింగ ఉప సర్పంచ్ సుంకన్న రామకృష్ణ ఓబులేసు షబ్బీర్ డొనెకల్లు గ్రామ సర్పంచ్ పి సురేష్ రాంబాబు సురేష్ మల్లికార్జున ప్రకాష్ కేశవులు,జులపాలు రాముడు, మేకల చిన్న తిమ్మన్న పాల్గొన్నారు.